తుఫాను ప్రభావంతో...

# ఆందోళనలో రైతులు



వివరాలు 2లో

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 1 డిసెంబర్ 2024 పేజీలు 8





## ఏళ్లు గడుస్తున్న కంచికచర్లలో మంచినీళ్లు లేవు

ముఖ్యంగా మోడల్ కాలనీల్లో...

# తాగునీటి కష్టాలు

**కంచికచర్ల నవంబర్ 30 మేజర్ న్యూస్ :** ఏళ్లు గడుస్తున్నా మంచినీళ్లు లేక స్థానికులు పడుతున్న ఇబ్బందులు వర్ణనా తీతంగా మారాయి. మూడు దశాబ్దాల క్రితం కంచికచర్ల ప్రాంతానికి సురక్షిత మంచినీరు అందించేందుకు చెవిటికల్లు పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. అప్పట్లో స్వర్గీయ దేవినేని వెంకటరమణ కృషితో ఈ ప్రాజెక్టు ప్రారంభం జరిగింది.నేటికీ అదే పైపులైన్ ద్వారా ఈ ప్రాంతానికి తాగునీరు సరఫరా అవుతుంది.దశాబ్దాలు గడిచినప్పటికిని పైపులైను మారలేదు.కానీ ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందింది.కానీ తాగునీరు లేక ప్రజల అలమటిస్తున్నారు. కాలేజీలు,అపార్ట్మెంట్లు నివాస గృహాలు పెరిగి జనాభా అంతకంతకు పెరుగుతున్నప్పటికిని తగిన తాగునీటి సరఫరా లేక ప్రజలు మినరల్ వాటర్ ప్లాంట్లకి పరిమితం కావాల్సి వస్తుంది. ప్రభుత్వాలు మారి ఎందరు నాయకులు వచ్చిన స్థానిక తాగునీటి సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందాన ఉంది. పేరుకు మేజర్ పంచాయతీ అయినప్పటికీ పంచాయతీ పరిధిలో పది రోజులలోపు ఏ కాలనీకైనా తాగునీరు అందిన దాఖలాలు 2

# రోల్ మోడల్‌గా మచిలీపట్నం

## రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం మచిలీపట్నం మండలంలోని పోతేపల్లి గ్రామంలోనీ జువెలరీ పార్కులో 1.98 కోట్ల రూపాయల పెట్రోనెట్ ఎల్ఎన్‌జి లిమిటెడ్ న్యూఢిల్లీ వారి సిఎస్ఆర్ నిధుల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ ట్రేడ్ సెంటర్ బిల్డింగ్ అభివృద్ధి పనుల శంకుస్థాపన, శిలాఫలకం ఆవి ష్కరణ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరిలతో కలిసి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆగిపోయిన జువెలరీ పార్కు అభివృద్ధి పనులు పార్లమెంటు సభ్యులు బాలశౌరి చొరవతో జీవం పోసుకోవడం చాలా సంతోషదాయకమన్నారు. జువెలరీ పరిశ్రమ, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు కోసం గతంలో మాజీ రాజ్యసభ సభ్యులు చిరంజీవి సహకారంతో 5 కోట్ల రూపాయలు మంజూరైనప్పటికీ కొన్ని అనివార్య కారణాలతో పూర్తికాక ఆగిపోయిందన్నారు. ఈ జువెలరీ పార్కును మరల అన్ని విధాల ప్రయోజనకరంగా తీర్చిదిద్ది చిరంజీవితో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రపంచంలో పోటీ తత్వం పెరిగిందని, రాను రాను సాంకేతికత కూడా పెరుగుతోందని, రోజురోజుకు ఆకృతులు మారిపోతున్నాయని అందుకు తగ్గట్టుగా మనం కూడా సాంకేతికతను అందిపుచ్చుకొని ముందడుగు వేయాలన్నారు.ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారీ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ ప్రారంభించామని, అందులో కొబ్బరి నీళ్లను గడ్డకట్టించి కొత్త కొత్త ఉత్పత్తులు తయారు చేసే ప్రయత్నం మిగతా 2లో

జాతీయ రహదారి విస్తరణ లబ్ధిదారులకు...

# నష్టపరిహారం వెంటనే అందజేయాలి

- సీపీ డబ్ల్యూఎస్ స్కీం ప్రస్తుత కాంట్రాక్ట్ రద్దుచేసి టెండర్లను రీ కాల్ చేయండి
- మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతాంగాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవాలి
- ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయండి



- ఎన్టీఆర్ జిల్లా సమీక్ష సమావేశంలో ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

2 లో

# అన్నదాతలను పూర్తిస్థాయిలో ఆదుకోవాలి

- లిఫ్ట్ ఇరిగేషన్, డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయండి
- వరదలతో తారురోడ్లు మట్టిరోడ్లుగా మారాయి
- రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి
- పంట పొలాలలో వరదల వల్ల ఏర్పడిన ఇసుక మేటను తొలగించాలి
- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** విజయవాడలో ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్, ఇరిగేషన్ కాంపౌండ్‌లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ 2

(మొదటిపేజీ తరువాయి)

## తాగునీటి కష్టాలు



లేకపోవడం గమనార్హం. రెండు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగటం ఈ ప్రాంత ప్రజల దౌర్భాగ్యం అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మోడల్ కాలనీ ఏర్పడి రెండు దశాబ్దాలు పైబడినప్పటికీని నేటికీ కాలనీవాసులను తాగునీటి కొరత పట్టిపీడిస్తుంది.కాలనీ ఏర్పాటైన తొలి రోజుల్లో వేసిన పైపులైన్ల ద్వారానే నేటికీ తాగునీటి సరఫరా జరుగుతుంది. కాలక్రమేన సిసి రోడ్లు ఏర్పా టు కావడంతో రహదారుల పక్కన నాలుగైదు అడుగుల లోతు గుంతలు తవ్వకొని వాటిలోకి దిగి నీటిని పట్టు కోవాల్సిన పరిస్థితి దాపురించింది.డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలం, మామూలు రోజుల్లో గుంతలో మురుగునీరు చేరి తాగునీరు కలుషితమవుతున్నాయి. కలుషితనీరు తాగి కాలనీవాసులు అనారోగ్యాల పాలవుతున్నారు. తాగునీరు రాక కాలవలు లేక మోడల్ కాలనీ వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, నాయకులు చొరవ తీసుకొని మోడల్ కాలనీకి సమృద్ధిగా తాగునీరు అందించి రోడ్లకు ఇరువైపులా కాలవలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

### తుఫాను ప్రభావంతో ఆందోళనలో రైతులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గత మూడు రోజులుగా ఆకాశం మేఘావృతమై తుఫాన్ వాతావరణం నెలకొనడంతో చేతికొచ్చిన వరి పంట ఏమవుతుందో అని రైతులు ఆవేదన చెందుతున్నారు.శుక్రవారం సాయంత్రం నుండి కురుస్తున్న వర్షాలకు కోతకు వచ్చిన వరి పైరు తల బరువెక్కి నేలబారు గా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటను కాపాడుకునేందుకు 24 గంటలు పంట పొలాల్లోనే ఉంటూ పడరాని పాట్లు పడుతున్నారు. అన్నదాత పై ప్రకృతి కన్నెర్ర చేసినట్లుగా ప్రతి సంవత్సరం ఏదో ఒక విధంగా నష్టపోతున్నారు. అవనిగడ్డ నియోజకవర్గం తీర ప్రాంతం కావడం వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రతి సంవత్సరం రైతులు వారి వారి పంటలను కాపాడుకునేందుకు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. ఇప్పటికే రైతులు ఎకరాకు 25 వేల నుంచి 30 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టి, చేతికి అంది వచ్చిన పంటను కాపాడుకునేందుకు అష్ట కష్టాలు పడుతున్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతన్నను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేసి రైతులను ఆదుకోవాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### అన్నదాతలను పూర్తి స్థాయిలో ఆదుకోవాలి



లక్ష్మీ షా, ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మినిస్టర్ సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుచున్న జిల్లా రివ్యూ కమిటీ మీటింగ్ లో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా పరిధిలో గల శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ ఇటీవలే కురిసిన భారీ వర్షాలు వరదల వల్ల జగ్గయ్యపేట నియోజకవర్గంలో పలు వ్యవసాయ ఎత్తిపోతల పథకాలు దెబ్బతిన్నాయన్నారు. రక్షిత మంచినీటి పంపింగ్ స్కీములు వరదల వల్ల పలు సమస్యలు ఏర్పడినట్లు తెలిపారు. వాటిని మరమ్మతులు చేయడానికి నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో పలు రోడ్లు వరదల వల్ల తీవ్ర నష్టాన్ని కలిగించాయని అన్నారు. తారురోడ్లు మట్టిరోడ్లుగా మారాయని వివరించారు. ప్రధానంగా మున్నేరు, పాలేరు వాగులలో ఉధృతంగా వచ్చిన వరద నీటి కారణంగా సమీపంలోని పంట పొలాలలో ఇసుక మేటలు వేశాయని దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇసుక మేటను తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

# రోల్ మోడల్‌గా మచిలీపట్నం



(మొదటిపేజీ తరువాయి)

జరుగుతోందన్నారు. అలాగే కాఫీలో కూడా వివిధ రకాలు చాలా ఉన్నాయని, ఇటీవల ఎంఎస్ఎంఈ ల ప్రోత్సాహం కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తే మొత్తం 600 మంది నమోదు చేసుకున్నారని, అందులో 275 మంది పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చారన్నారు. ప్రతి నెల 100 మందితో యూనిట్లను నెలకొల్పి శిక్షణ నిచ్చే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. అలాగే ఎందుకు పనికిరాదని ఇప్పటివరకు అనుకుంటున్న గుర్రపు డెక్కతో చిన్నాపురంలో ఒక వర్క్ షాప్ నిర్వహించి వాటిని ఎండబెట్టి బుట్టలు టోపీలు వివిధ రకాల అల్లకాలను తయారుచేసి మార్కెటింగ్ చేసే ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరో 25 ఎకరాలను సేకరించి జువెలరీ పార్కు విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోల్డ్ ప్రిన్స్ వారు వెండి, బంగారం కూడా తయారు చేయడం శుభ పరిణామం అన్నారు. ఔత్సాహికులు ముందుకు వచ్చి కొత్త కొత్త ఆలోచనలు, విధానాలతో వ్యాపారాలు మొదలు పెట్టాలన్నారు. ఆలోచన విధానంలో మార్పు రావాలని, మనం ఎక్కడ ఉన్న అక్కడికి ఆహారం గానీ, వస్తువులు గానీ తీసుకువచ్చే స్విగ్గి ఆలోచన మన జిల్లాకు చెందిన ఉయ్యూరు కుర్రాడిదేనన్నారు. పెద్దలందరి సహకారంతో మచిలీపట్నాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. అన్నాడుతులను ఆదుకోవడానికి తొలి విడతలో ఇప్పటికే ఒక అన్న క్యాంటీన్ ప్రారంభించామని, రెండో విడతలో జువెలరీ పార్క్, బేబీ సెంటర్లలో రెండు చోట్ల అన్న క్యాంటీలను త్వరలో ఏర్పాటు చేయనున్నామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి జువెలరీ పార్క్ అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకొని 2 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులను తీసుకురావడం అభినందించదగ్గ విషయమన్నారు. చిలకలపూడి బంగారు కవరింగ్ నగలకు ప్రసిద్ధి చెందిందన్నారు. అంతే కాకుండా ఈ ప్రాంతంలో 500 బంగారు కవరింగ్ కంపెనీలు ఉన్నాయని, వీటి ద్వారా వేలాదిమంది ఉద్యోగాలు పొంది నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. గతంలో మాజీ రాజ్యసభ సభ్యులు చిరంజీవి జువెలరీ పార్కు ట్రేడ్ సెంటర్ కోసం నిధులు మంజూరు చేశారని అయితే ఆ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయన్నారు. మరల ఎంపి బాలశౌరి చొరవతో 2 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో అద్భుతంగా పనులు పూర్తి చేయాలన్నారు.మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ జువెలరీ పార్క్ అభివృద్ధి కోసం గతంలో రాజ్యసభ సభ్యులు చిరంజీవి కోటి 60 లక్షల రూపాయలను ఇచ్చారని, అనుకున్న విధంగా భవనం పూర్తి గాక ఆగిపోయిందన్నారు. జువెలరీ పార్క్ వ్యాపారాభివృద్ధి కోసం ఉపయోగపడేలా అన్ని విధాల తీర్చిదిద్దుతామన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు చిరంజీవిని భవనం ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తామన్నారు. పెదకళ్లేపల్లిలో ప్రముఖ రచయిత వేటూరి సుందర రామమూర్తి పేరిట, ఘంటసాల లో వెంకటేశ్వరరావు పేరిట ఒక్కొక్కటి కోటి రూపాయల వ్యయంతో కళ్యాణ మండపాలను నిర్మించనున్నామన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం 20 నుంచి 30 ఎకరాల స్థలాన్ని ఏపీఐఐసీ నుండి తీసుకొని ఒక్కో మహిళకు 20 సెంట్లు చొప్పున పరిశ్రమలు నెలకొల్పుటకు కృషి చేస్తామన్నారు. ఇందుకోసం ఎం ఎస్ ఎం ఈ రంగంలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామ న్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందే అవకాశాలు చాలాఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా బ్యాంకుల నుండి రుణాలు పొందే హక్కు ప్రజలకు ఉందనీ తద్వారా పలు రకాల పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. సిజిటిఎంఎస్ అనే కేంద్ర ప్రభుత్వం పథకం ద్వారా మంచి సమగ్ర ప్రాజెక్టు నివేదిక ఉంటే 5 కోట్ల రూపాయల వరకు బ్యాంకు రుణం కొల్లేటరల్ సెక్యూరిటీ లేకుండా పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం గోల్డ్ కవరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి, ఆర్టీసీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులకు ఘనంగా సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం వెంకటరావు, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ రాయన్న, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ, సోడిశెట్టి బాలాజీ, గోల్డ్ ప్రిన్స్ నరసింహ రావు, ప్రసాదరావు, గోపు సత్యనారాయణ, మాదివాడ రాము, ఇలియాస్ భాష, తదితర అధికారులు, అనధికారులు, గోల్డ్ కవరింగ్ కంపెనీల యజమానులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రహదారి విస్తరణ లబ్ధిదారులకు...

## నష్టపరిహారం వెంటనే అందజేయాలి




**నందిగామ, నవంబర్ 30, మేజర్ న్యూస్ :**గతంలో సంభవించిన అధిక వర్షాలు వరదల కారణంగా నందిగామ నియోజకవ ర్గంలో అన్నదాతలు పూర్తిగా నష్టపోయారని, వారిని తక్షణమే ఆదుకోవాలని ఏపీ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శనివారం విజయవాడ జలవనరుల శాఖ కార్యాలయం రైతు శిక్షణ కేంద్రం భవనంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా సమీక్ష సమావేశం (డీఆర్సీ)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో జాతీయ రహదారి విస్తరణ (6 లైన్లు) భూసేకరణలో లబ్ధిదారులకు ఇంతవరకు నష్టపరిహారం అందలేదని వారికి వెంటనే నష్టపరిహారం వెంటనే అందజేయాలి అని ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కోరారు. అదేవిధంగా మరికొన్ని అంశాలపై మాట్లాడుతూ, రాఘవాపురం, ముప్పాళ్ళ సి పి డబ్ల్యూ ఎస్ స్కీం ప్రస్తుత కాంట్రాక్టర్ – 55% లెస్ ఏ విధంగా వేశారో అధికారులు కూడా సమాధానం చెప్పలేదని కావున వాటిని అంత తక్కువకు ఏ విధంగా కోడ్ చేశారో విచారణ చేసి వాటిని రద్దుచేసి, టెండర్లను రీ కాల్ చేయండి అని సూచించారు. కంచికచర్ల వీరులపాడు మండలాల్లో రైతులు పండించిన పెసలు ఇంతవరకు ప్రొక్యూర్మెంట్ జరగలేదని, మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతాంగాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవాలి కోరారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 86 కోట్లు మంచినీటి ప్రాజెక్టు ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ ప్రాజెక్టు (ఏఐఐబీ) మంజూరైతే, గత ఐదేళ్లు వైసీపీ హయాంలో నత్త నడక నడిచాయని ఆ పనులను త్వరిత గతిన పూర్తి చేయండి అని కోరారు. అదేవిధంగా కొద్ది మాసాల క్రిందట సంభవించిన విపత్తుతో మునేరు వరదతో నందిగామ నియోజకవర్గంలో పంటపొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతంగం తీవ్ర నష్టాల పాలయ్యారని తెలిపారు. కొందరికి ఇళ్లు దెబ్బతిన నష్టపరిహారం అందాల్సిన వారికి పరిహారం అందజేయాలని కోరారు. ప్రత్యేకించి దెబ్బతిన్న ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు చేసి రైతులకు వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కలక్టర్ లక్ష్మీషా, ఎన్టీఆర్ జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## అమ్రితసాయి విద్యార్ధులకు కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం




**కంచికచర్ల నవంబర్ 30 మేజర్ న్యూస్ :** అమ్రిత సాయి కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి అకడమిక్ ప్రోగ్రాం తో పాటు స్కిల్ ఓరియెంటెడ్ కోర్సు లో భాగం గా విద్యార్థులకు కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం ను ప్రారంభించామని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కె. రామ మోహన్ రావు తెలియ చేసారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అకడమిక్ ఎబిలిటీ, ఆంగ్ల సమాచార నైపుణ్యం, బాషా నైపుణ్యం, నూతన ఉద్యోగావకాశాలు, విదేశీ విద్య, ఉద్యోగం, ఇం డస్ట్రీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అమ్రిత సాయి కళాశాల ప్రతిష్టా త్మక కేం బ్రిడ్జి యూనివర్సిటీ తో అనుసంధానం చేసుకొని కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రో గ్రాం (బి వన్ ప్లస్ లెవెల్), లింగ్వ స్కిల్స్ అనే నూతన కోర్సులను ప్రవేశ పెట్టినం దుకు గర్విస్తున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా కేంబ్రిడ్జి యూనివర్సిటీ అసెస్మెంట్ అండ్ ప్రెస్ మెంబర్ పి. మల్లిఖార్జున నాయుడు విచ్చేసి విద్యార్థులకు ఈ ప్రోగ్రాం యొక్క ప్రాముఖ్యతను, దీనిని అవలంబించే పద్ధతిని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు.

ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ మాట్లాడుతూ ఈ కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం ను పూర్తి చేసి సర్టిఫికేషన్ పొందినట్లైతే ఐఇఎల్‌టిఎస్, టిఓఈఎఫ్ఎల్, జీఆర్ఈతో సంబంధం లేకుండా కొన్ని దేశాలలో ఉన్నత విద్య కు, ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలియ చేసారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బాషా నైపుణాన్ని మెరుగుపరచుకోవాలని కోరారు. బి.టెక్ ప్రదమ సంవత్సరం నుంచే ఈ ప్రోగ్రాం ను ప్రారంభించటం పట్ల హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి , అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, అన్ని విభాగాల అధిపతులు, కళాశాల కేంబ్రిడ్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హేమ కృష్ణ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నేత మిర్జా మహమ్మద్ అలీ మృతి





**పామర్రు నవంబర్ 30 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం, అలినఖిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మీర్జా మహమ్మద్ అలీ (76) శనివారం తెల్లవారుజామున స్వగృహంలో మృతి చెందారు. దాదాపు సంవత్సర కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాయన శనివారం మరణించారు. 1983 నుంచి పార్టీకి అంకిత భావంతో పని చేస్తూ ప్రజాసేవలో పాల్గొన్న ఆయన, స్ఫూర్తిదాయక నేతగా గుర్తింపు పొందారు. ఏపీ మైనార్టీ సెల్ సభ్యుని గా, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా సుదీర్ఘకాలంగా పని చేశారు.

### ఎమ్మెల్యే కుమార్ రాజా సంతాపం

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మిర్జా మహమ్మద్ అలీ మరణ వార్త తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అలీనఖిపాలెం లో మహమ్మద్ అలీ స్వగృహానికి వెళ్లి ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీకి కట్టుబడి పని చేసిన

### నివాళులర్పించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

వ్యక్తిగా గుర్తింపు పొందిన ఆలీ మృతదేహంపై తెలుగుదేశం పార్టీ జెండాను కూడా ఉంచారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ, తాను అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘంటా సురేష్, వీరపనేని శివరాం తదితరులు పాల్గొని ఆలీ మృతదేహానికి నివాళులర్పించారు.

### ఆలీ మృతి పట్ల నారా లోకేష్ సంతాపం

**పామర్రు నవంబర్ 30 మేజర్ న్యూస్ :** పమిడి ముక్కల మండలం అలీనఖిపాలెం చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అలీ మృతి పట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఎల్లప్పుడూ పసుపు దుస్తులను ధరిస్తూ అన్ని కార్యక్రమాలకు హాజరవుతూ పార్టీ పటిష్టతకు కృషిచేసిన ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.






## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో డి.సి.పి.లు, తిరుమలేశ్వర రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, పోలీస్ అధికారులు కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీవిరమణ పొందిన వారు సి.ఎస్.బి (కంట్రోల్ రూమ్) సబ్‌ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.లక్ష్మీనారాయణ, వన్ ట్రాఫిక్ పి. ఎస్. అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ ఎ.చెన్నయ్య నాయుడు, సి.సి.ఆర్.బి.(ఐ. టి. కోర్)అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ సి.హెచ్.వి.విగ్నేశ్వర రావులను అభినం దించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ ఏ.డి.సి.పి. ఎం.రాజారావు, ఏ.ఓ సునీత, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు, అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర స్థాయి గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న 83 ఏళ్ల మహిళకు ఏవోఐలో విజయవంతంగా చికిత్స



**విజయవాడ మేజర్ న్యూస్ :** తీవ్ర స్థాయి గర్భాశయ ముఖద్వార (సర్విక్స్) క్యాన్సర్‌తో బాధపడుతున్న 83 ఏళ్ల అల్లాడి రత్తమ్మ అనే రోగికి కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏఓఐ)లో విజయవంతమైన చికిత్స అందించారు. పేషెంటు రత్తమ్మ ఆరు నెలలుగా వైట్ డిశ్చార్జ్, నాలుగు నెలలుగా రక్తస్రావం, రెండు నెలలుగా కడుపు నొప్పితో సహా తీవ్రస్థాయి లక్షణాలతో హాస్పిటల్‌కు వచ్చారు. చికిత్సలో రాడికల్ రేడియో థెరపీ, కంకరెంట్ కీమోథెరపి, బ్రేకిథెరపీతో కూడిన మల్టీ డిసిప్లినరీ విధానం అనుసరించారు. ఏఓఐ కానూరు రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సి. సాయి స్నేహిత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "మేం అనుసరించిన చికిత్సా విధానం ద్వారా రోగికి ప్రభావవంతంగా చికిత్స లభించింది. దుష్ప్రభావాలను తగ్గించడం ద్వారా ఆమె తన జీవన నాణ్యతను తిరిగి పొందేందుకు ఈ చికిత్స వీలు కల్పించింది" అని పేర్కొన్నారు. తమ హాస్పిటల్ సాధించిన ఈ విజయం పట్ల సిటిఎస్ఐ దక్షిణాసియా సీఈఓ హరీష్ త్రివేది, ఏఓఐ ఆంధ్రప్రదేశ్ ఆర్ సిఓఓ మహేందర్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.

డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

బంటుమిల్లి మేజర్ న్యూస్ : బంటుమిల్లి మండల న్యాయ సేవ సాధికార కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవా సాధికార కమిటీ చైర్మన్, బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ ఏం భాస్కర రావు కోరారు. ఈ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు వారి కేసులలో రాజీ పడ్డదగ్గ కేసులను రాజీ చేసుకోవచ్చన్నారు. అలాగే సివిల్, ఎక్సైజ్ తదితర కేసులలో ఇరు పార్టీలు వారి ఒప్పందం మేరకు రాజీచేసుకుని లోక్ అదాలత్ ద్వారా సమన్యాయం పొందవచ్చు అన్నారు. తద్వారా ఇరు పార్టీలకు వారి విలువైన సొమ్ము, సమయం లోక్ అదాలత్ రాజీమార్గం ద్వారా ఆదా అవుతుందన్నారు. ఇందుకు ఆయా శాఖల అధికారులు రాజీ పడ్డదగ్గ కేసులను ఇరు వర్గాల వారికి వివరించాలని సూచించారు. గౌరవ ఉన్నత కోర్టు వారు ఆదేశాల మేరకు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## మాజీ సీఎం జగన్‌ని కలిసిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్. జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన సందర్భంగా వేములకొండ తిరుపతి రావు దంపతులు వైయస్.జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు సూచించారు ఈ సందర్భంగా వేములకొండ తిరుపతిరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## శ్రీ యోగానంద లక్ష్మినరసింహ స్వామి వారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్



**జగ్గయ్యపేట,నవంబర్ 30, మేజర్ న్యూస్:** మండలంలో వేదాద్రి గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. స్వామి వారి దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు కమిషనర్ నిర్వహించారు. అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు ఆయనకు అందజేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కనూరి సురేష్,కెసిపి కంపెనీ ప్రతినిధి పాటిబండ్ల రాంప్రసాద్, సూపరింటెండెంట్ రత్నాకర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరునిగా శ్రీశైల మల్లన్న దర్శనం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గత నెలరోజులుగా వివిధ అలంకారములలో దర్శనమిచ్చిన మల్లిఖార్జునుడు నేడు శనివారం శ్రీ వేంకటేశ్వరునిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఒక్కసారిగా శ్రీ వేంకటేశ్వరుని దర్శనం లభించేసరికి భక్తులు తాము శివాలయానికి రాకుండా దారితప్పి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చామా అని నిర్ఘాంతపడిన సంఘటన హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ మల్లన్న స్వామి దేవాలయం వద్ద జరిగింది. కార్తీక మాసం నెలరోజులుగా మల్లిఖార్జున స్వామి, జటార్ఝూటధారిగాను, అర్ధనారీశ్వరునిగా, మహావిష్ణువుగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అయితే ఈరోజు శ్రీ వేంకటేశ్వర స్వామిగా దర్శనమివ్వడంతో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించలేకపోయినా మల్లిఖార్జున స్వామి ఆలయంలో తమకు శ్రీ వేంకటేశ్వరుని దర్శనం లభించిందని ముచ్చటపడిపోతున్నారు. అందుకే శివాయ విష్ణు రూపాయ విష్ణవే శివాయ నమః అన్నారు.



## లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠినమైన చర్యలు

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం కృష్ణలంక జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సర్వీస్ రోడ్లో పర్యటించి ఆ ప్రాంతంలో గల షాపులకు ట్రేడ్ లైసెన్స్ ఉందా లేదా అని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యాపారం చిన్నదైనా, పెద్దదైన, వ్యాపారం చేసే ప్రతి వ్యక్తికి ట్రేడ్ లైసెన్స్ ఖచ్చితంగా ఉండాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే వారిపై ఖఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యుత్ మోటర్ దొంగలకు చెక్ పెట్టిన నందివాడ పోలీసులు



**నందివాడ,మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు సీ.ఐ ఎస్.ఎల్.ఆర్ సోమేశ్వరరావు పర్యవేక్షణలో నందివాడ ఎస్సై కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆక్వా రైతులు ఫిర్యాదు మేరకు నేరస్తులపై నిఘా పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ సీఐ సోమేశ్వరరావు మాట్లాడుతూ గత వారం రోజులుగా చేపల చెరువుల వద్ద విద్యుత్ మోటార్లు దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎస్.ఐ కె.శ్రీనివాస్ తన సిబ్బందితో చాకచక్యంగా మోటర్ దొంగలను పట్టుకుని వారి వద్ద నుంచి ఓ మోటార్ సైకిల్ 125 ఎపి 40 సిఆర్ 5896, కారు ఎపి31సిడబ్ల్యూ0556 సుమారు 34 విద్యుత్ మోటార్లు వాటి విలువ 316000 విలువ చేసే మోటర్లను ముబారక్ సెంటర్ పాత ఐరన్ షాప్ అస్మతుల్లా బేగ్ వద్ద రికవరీ చేసి నిందితులను అదుపులోకి తీసుకున్న నందివాడ ఎస్.ఐ కె.శ్రీనివాస్. నిందితులను విచారించగా జి.శ్యామ్ ప్రవీణ్ కుమార్, జి.శశికుమార్, డి.రాంబాబు, అస్మతుల్లా బేగ్ అను వారు చెడు వ్యసనాలకు అలవాటుపడి తమ ఆర్థిక ఇబ్బందులను తీర్చుకోవడానికి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో తప్పు దోవను ఎంచుకున్నారని తెలిపారు. చేపల చెరువులను టార్గెట్ చేసుకొని, విద్యుత్ మోటర్లు దొంగతనం చేయడానికి పాల్పడుతున్నట్లు ఒప్పుకోవడం జరిగిందని గుడివాడ రూరల్ సి.ఐ ఎస్.ఎల్.ఆర్.సోమేశ్వరరావు మీడియాకి తెలియపరిచారు.

## టీడీపీ శాశ్వతసభ్యత్వం పొందిన నల్లూరు నాగసుజిని

### సభ్యత్వ డిజిటల్ రశీదును అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు







**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన నల్లూరు నాగసుజిని తెలుగుదేశం పార్టీ శాశ్వతసభ్యత్వాన్ని స్వీకరించారు. మొబైల్ ఫోన్లో డిజిటల్ పేమెంట్ ద్వారా రూ.1 లక్ష సొమ్మును చెల్లించారు. సభ్యత్వం నమోదు అనంతరం దానికి సంబంధించిన డిజిటల్ రశీదును మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం గుంటుపల్లిలో ప్రత్యేకంగా జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందజేశారు. మైలవరం నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కూడా శాశ్వత లేదా సాధారణ సభ్యత్వాలను విస్తృతంగా నమోదు చేసుకోవాలని శాసనసభ్యులు కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. వాట్సాప్, టెలిగ్రామ్, తెలుగుదేశం పార్టీ వెబ్సైట్ లింక్ క్లిక్ చేస్తే క్షణాల్లో మీ టీడీపీ సభ్యత్వం నూతనంగా నమోదు, రెన్యువల్ అవుతుందని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని ఇప్పుడు మీ మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ నుంచి వాట్సాప్ ద్వారా అయితే bit.ly/4eK2Lj5 లింక్ను, లేదా telugudesam.org/membership-2024 ... వెబ్ సైట్ లింక్ ద్వారా ఆన్ లైన్లోనే తీసుకోవచ్చన్నారు. లేదా పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చని శాసనసభ్యులు కృష్ణప్రసాదు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణా నదిలో బాట నిర్మాణ పనులను పర్యవేక్షించిన గురుమూర్తి



**పామర్రు నవంబర్ 30 మేజర్ న్యూస్:** పామర్రు నియోజకవర్గం పరిధిలోని తోట్లవల్లూరు మండలం తోట్లవల్లూరు గ్రామంలో కృష్ణా నది మీదుగా బాట నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్



వీరంకి వెంకట గురుమూర్తి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో చర్చించి అధికారులతో కలిసి సమన్వయంతో రహదారి పనులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తితో పాటు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గొరిపర్తి గోపయ్య, ప్రధాన కార్యదర్శి వల్లూరు రాంబాబు, నక్కలపూడి మురళి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వన సమారాధన కార్యక్రమంలో నరేష్



**పామర్రు నవంబర్ 30 మేజర్ న్యూస్ :** పెదన నియోజకవర్గ కాపు సంక్షేమ నిర్మాణ సేన ఆధ్వర్యంలో బల్లిపర్రు గ్రామంలో ఏర్పాటుచేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిసెట్టి నరేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ తో పాటు రాపర్ల ఎంపీటీసీ సభ్యుడు కూనపరెడ్డి సుబ్బారావు, పామర్రుమండల అధ్యక్షులు గుంపా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం కృషి



### ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు నవంబర్ 30 మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సలపై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులను విడుదల చేయిస్తున్నామని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. శనివారం పామర్రులోని పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద విడుదలైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవడమే లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేదలకు ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదురైనప్పుడు ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం చేయించుకునే వెసులుబాటు ఉందని కొన్ని వ్యాధులకు సంబంధించి ఆరోగ్య శ్రీ పథకం లేకపోవడంతో అటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నామన్నారు. అంతేకాక పెద్ద చికిత్సలకు ఆర్థికంగా ఇబ్బంది పడే వారికి ముఖ్యమంత్రి నుండి నేరుగా ఎల్ఓసి రూపంలో ఆర్థికంగా సహకారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 160 రోజుల కాగా ఇప్పటికే మూడు విడతలుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించమన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఎదురైన ఆదుకుంటున్నామన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టంతోపాటు ఆర్థికంగా ఇబ్బంది పడే వారికి సహకారాన్ని కూడా అందిస్తూ తమ ప్రభుత్వం ముందుకు సాగుతోంది అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో తమ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకుంటూ అభివృద్ధి - సంక్షేమం రెండింటిని రెండు కళ్ళలా చూస్తున్నాయని పేర్కొన్నారు. తనను శాసనసభ్యునిగా ఎన్నుకున్న ప్రజలకు సేవకుడిగా నిరంతరం అందుబాటులో ఉంటూ పని చేస్తానని, ఎవరికి ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అలాగే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న సభ్యత్వ కార్యక్రమంలో కూడా ప్రతి ఒక్కరు చురుగ్గా పాల్గొంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 39 మంది లబ్ధిదారులకు 20 లక్షల 87 వేల నాలుగు రూపాయలు నిధుల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పామర్రు, తోట్లవల్లూరు, పెదపారుపూడి మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, వీరపనేని శివరాం, చలసాని రమేష్ చౌదరి (చంటి) లతోపాటు లబ్ధిదారులకు చెందిన గ్రామాల పార్టీ అధ్యక్షులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీటిపిఎస్ నుండి వెలువడే కాలుష్యం పై స్పందించిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్




### విజయవాడ థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల కలిగే కాలుష్యంపై ఎన్ జి టి స్వయంసిద్ధంగా విచారణ చేపట్టింది



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ వీటిపిఎస్ వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడి నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో వచ్చిన వార్తను న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ, ఛైర్పర్సన్ డాక్టర్ ఏ సెంథిల్ వేల్తో కూడిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్రిన్సిపల్ బెంచ్ స్వయంచాలకంగా స్వీకరించింది. ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నం, కొండపల్లి నివాసితులచే.అసలు అప్లికేషన్ నవంబర్ 4, 2024 నాటి వార్తా అంశం ఆధారంగా స్వయంచాలకంగా నమోదు చేయబడింది.ప్లాంట్ నుండి వెలువడే దుమ్ము, బూడిద వల్ల గుండె, ఊపిరితిత్తుల జబ్బులు వస్తున్నాయని, పవర్ ప్లాంట్ విడుదల చేసే బూడిద దాదాపు 10 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను కలుషితం చేసి సమీపంలోని పంటలను దెబ్బతీస్తోందని వార్తా అంశం హైలైట్ చేస్తుంది.ఈ అంశం వాయు (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం, 1981, పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 యొక్క నిబంధనలను ఉల్లంఘించిందని ఎన్ జి టి గమనించింది.ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, విజయవాడ జిల్లా మేజిస్ట్రేట్లను ట్రిబ్యునల్ ప్రతివాదులుగా చేర్చింది.తదుపరి విచారణ తేదీకి కనీసం ఒక వారం ముందు ట్రిబ్యునల్లోని సదరన్ జోనల్ బెంచ్ ముందు అఫిడవిట్ ద్వారా తమ స్పందనలు/ప్రత్యుత్తరాలను దాఖలు చేయాలని ప్రతివాదుల నుఆదేశించింది. ప్రతివాదులను ఎన్ జి టి ఆదేశించింది.ట్రిబ్యునల్ తదుపరి చర్య కోసం అసలు దరఖాస్తును చెన్నైలోని దక్షిణ జోనల్ బెంచ్ కు బదిలీ చేసింది, ఈ అంశాన్ని జనవరి 10, 2025న విచారణకు జాబితా చేసింది.

# ఇసుక కార్మికులకు మాజీ ఎమ్మెల్యే కైలే క్షమాపణలు చెప్పాలి



**పామర్రు నవంబర్ 30 మేజర్ న్యూస్:** తోట్లవల్లూరు మండలం వచ్చిన మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఇసుక కార్మికులను కించపరిచే విధంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని, ఇసుక కార్మికులకు క్షమాపణ చెప్పాలని దళిత నాయకులు, ముఠామేస్త్రిలు డిమాండ్ చేసారు. గత జగన్ ప్రభుత్వంలో మీ హయాంలో ఒక్క కార్మికుడైన ఒక్క రూపాయి కూడా సంపాదించలేదు. ఎంత సేపు మీరు, మీతమ్ముడు, మీ నాయకులు పగలనక రాత్రి అనక, లారీలు లారీలు తోలుకుని వందలాది కోట్ల రూపాయలు దోచుకున్న మీరు విమర్శలు చేయడం దెయ్యాలు వేదాలు చెప్పినట్లుగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పుణ్యం, మా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం సహకారంతో కరకట్ట వెంబడి వేలాదిమంది బతుకుతున్నారని పేర్కొన్నారు. మా కడుపు మీద కొట్టొద్దు, మీరే ఐదు సంవత్సరాలు దోచుకున్నారన్నారు. ఇప్పుడేమో ఎవరికి రూపాయి ఇవ్వ వద్దు మీరే ఇసుక తోలుకుని లేబర్ బతకండి అన్న మా మంచి ప్రభుత్వం ఇది అంటూ జిల్లా దళిత నాయకులు మట్టా అమృత బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు దేవరపల్లి నాగరాజు, ముఠా మేస్త్రిలు నందేటి అశోక్, కొవ్వల శ్రీకాంత్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షాన నిలబడిన కూటమి ప్రభుత్వం





**మాటమీద నిలబడే మంచి ప్రభుత్వం : రాష్ట్ర కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం మచిలీపట్నం నగరంలోని 46 వ డివిజన్ నారాయణపురం శ్రీ కోదండ రామాలయం వద్ద రాష్ట్ర మంత్రి కొలు రవీంద్ర, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరిలతో కలిసి పలువురు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. మంత్రి పింఛన్దారులతో మమేకమై వారి యోగక్షేమాలను ఎంతో ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. పింఛన్దారులు కూడా ఎంతో అభిమానంగా మంత్రితో ముచ్చటించారు. తొలుత ఆ వీధిలో శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి వారు పూజలుచేసి టెంకాయలు కొట్టారు. అనంతరం వారు శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి పనిచేసే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. జూన్ నెలలో ప్రభుత్వం వచ్చినప్పటికీ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి ఏప్రిల్,మే, జూన్ నెలలో పెంచిన వేయి రూపాయల పింఛను కలుపుకొని మొత్తం 7 వేల రూపాయలు జూలైలో అందజేసిన మంచి ప్రభుత్వం అన్నారు. వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు 4వేల రూపాయలు చొప్పున, దివ్యాంగులకు 6000 రూపాయలకు, మూత్రపిండం, ఎయిడ్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 10వేల రూపాయలు చొప్పున, నూరు శాతం అంగవైకల్యంతో మంచానికే పరిమితమైన దివ్యాంగులకు 15 వేల రూపాయలు చొప్పున పింఛనును అందజేస్తున్నామన్నారు. డిసెంబర్ ఒకటో తేదీన సెలవు దినం కావడంతో పింఛను లబ్ధిదారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకరోజు ముందుగానే శనివారం పింఛన్లను పంపిణీ చేయాలని నిర్ణయించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం తెల్లవారుజాము నుండే పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలైందని, 64 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, ఉదయం పది గంటల సమయానికి 80% పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు అదేవిధంగా జిల్లాలో 2.70 లక్షల మందికి 80 శాతం పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని మచిలీపట్నం నియోజకవర్గంలో సుమారు 30,500 మందికి పింఛన్లు 78% మేరకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భారతదేశంలో ఎక్కడ అమలులో లేని విధంగా అత్యధికంగా నెలకు 4 వేల రూపాయల పింఛను ఇస్తున్న రాష్ట్రం ఏదీ లేదని, ఆ ఘనత మన రాష్ట్రానికి దక్కింది అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని, సూపర్ సిక్స్ లో భాగంగా దీపావళి నాడు దీపం 2.0 పథకాన్ని ప్రారంభించామని చెప్పారు. అలాగే రైతుల ఇబ్బందులను తీర్చే విధంగా డబ్బులు అందజేస్తున్నా అన్ని విధాల ఆదుకుంటూ ఉందన్నారు. ఈ విషయం ప్రజలందరూ అర్థం చేసుకోవాలన్నారు. అలాగే అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజల ఆకలిని తీరుస్తున్నామన్నారు. పింఛను లబ్ధిదారులు వరుసగా రెండు నెలలు పింఛను ఏదో కొన్ని కారణాల వలన తీసుకోకపోయినప్పటికీ ఆ పించను రద్దు కాదని, మూడవ నెలలో మొత్తం మూడు నెలల పింఛను లబ్ధిదారులు పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని చెప్పారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలను ఎంతగానో ఆదుకుంటుందన్నారు. పేదలు పింఛన్ కోసం కార్యాలయం కార్యాలయాలు తినకుండా చుట్టూ తిరగకుండా వారి ఇంటి వద్దకే పింఛను అందించే బృహత్తర కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ సామాజిక భద్రత పింఛన్లు అందజేస్తుందన్నారు. దాదాపు 60 లక్షల మందికి పైబడి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ విధంగా పింఛన్లు పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమే అని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. వేలకోట్ల రూపాయల భారం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం భరిస్తూ శక్తి వంచన లేకుండా సూపర్ సిక్స్ లోని పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. దీపావళి నాడు దీపం 2.0 పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, 46 వ వార్డు సచివాలయ కార్యదర్శులు డాక్టర్ శివమణి,శిరీష, రాజేంద్ర శ్రీనివాసరావు స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ తదితర అధికారులు, అనధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## 37,744 మందికి డిసెంబర్‌లో రూ.15.98 కోట్ల పింఛన్ సొమ్ము

**మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు**

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గంలో 37,744 మందికి డిసెంబరు మాసంలో రూ. 15,98,31,000 ల పింఛన్ సొమ్ము పంపిణీ చేస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ సొమ్మును ఆయన శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చుతోందన్నారు. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు అభివృద్ధితో పాటు పేదల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ప్రతినెలా ఠంచనుగా 1వ తేదీన తెల్లవారుజామునే తలుపు తట్టి పేదల ఇళ్లకే నేరుగా పింఛన్ల సొమ్ము అందజేస్తున్నారన్నారు. ఒకవేళ 1వ తేదీ ఆదివారం అయితే ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడి వారికి సొమ్మును అందజేసి, భరోసా కల్పించారు. ఈ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా కొత్త వెలుగులు

**గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు.**



**గన్నవరం, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా వృద్ధులు, వికలాంగుల జీవితా ల్లో కొత్త వెలుగులు వచ్చాయని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఆదివారం కావటంతో ఒక రోజు ముందుగానే ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శనివారం విజయవాడ రూరల్ మండలంలోని నిడమానూరు ఎనికెపాడు గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ వెళ్లి లబ్దిదా రులను పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకుం టూ ఆయన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీకి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. పెన్షన్లు పంపిణీ లో ప్రభుత్వం ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేస్తూ ప్రజల వద్దకే పాలన తీసుకుని వెళ్తుందని అన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవం ఉన్న చంద్ర బాబు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజలు ఎన్డీయే కూటమి కి భారీ మెజార్టీ నీ ప్రజలు కట్టబెట్టారని అన్నారు. గత పాలకుల పరిపాలన శాపం కారణంగా బుడమేరు కు వరద ముప్పు వచ్చిందనీ చెప్పారు. 12 రోజులు పాటు ఇల్లు వదిలేసి కలెక్టరేట్ నే తన కార్యాలయం గా మార్చుకుని చంద్రబాబు నాయుడు పని చేశారనీ గుర్తు చేశారు. వైసిపి పార్టీ నాయకుడు జగన్ మోహనరెడ్డి అసెంబ్లీ రాకుండా మైక్ ఇవ్వట్లేదు అనే చెప్పటం అమానుషం అని పేర్కొన్నారు. శాసన సభకు వస్తే మైక్ ఇస్తారో లేదో తెలుస్తుందనీ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పై శాసనాలు చేసే శాసన సభలో నాయకులు ప్రశ్నించాలని సూచించారు. ప్రజల తరుపున వైసిపి పార్టీ శాసన సభ్యుల్ని, జగన్మోహన్ రెడ్డి నీ అసెంబ్లీ కి రావాలని కోరుతున్నా అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోనేరు శివరామ కృష్ణారావు చాగంటిపాటి కృష్ణ, పొదిలి శ్రీను, వెంకట నారాయణ, పొదిలి లలిత, కోనేరు సందీప్, బత్తిన చలపతి, పొదిలి దుర్గా రావు, టంకశాల శివ, బండి వెంకట్రావు, గరికిపాటి రామ్మోహన్ రావు, ఆరవపల్లి రమేష్, జూలాది సత్యనారాయణ, అడుసుమిల్లి నవీన్, మాదల నాని బాబు, మీసాల రామ్మూర్తి, మహమ్మద్ షఫీ, దావీదు, వందనం, నరేష్, బాబీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ల పంపిణీలో గోపు సత్యనారాయణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం తెల్లవారుజాము నుండే కానూరు గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పెన్షన్ల పండగ ప్రారంభమైంది. ఈ కార్యక్రమం కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ ఆధ్వర్యంలో పంపిణి కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వికలాంగుల పెన్షన్ 3000 నుంచి 6000 లకు, వృద్ధాప్య-వితంతు-మత్స్యకార- కల్లు గీత- ఒంటరి మహిళ పెన్షన్ లు 3000 ల నుంచి 4000 వేలకు, పక్షవాతంతో బాధపడుతున్న వారికి 5000 నుంచి 15000 కి పెంచడం జరిగింది. ఇందులో భాగంగా కానూరు పంచాయితీ కి 354 పెన్షన్స్ కి గాను రూ 2,01,000 రూపాయలు మంజూరు చేయటం జరిగిందని గోపు సత్యనారాయణ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివి మహేష్, బొమ్మిడి ఏడుకొండలు, పీతా రాము,మోపిదేవి కృష్ణ,చిటికినేటి అయ్యప్ప, గోపు వెంకట రమణ, బోలిశెట్టి నాని, ఈమని సత్యనారాయణ మోకా రాజు,వంకా కాశీ,బొట్ల సాయి, బొమ్మిడి లక్ష్మణరావు, నాగిడి వెంకట నాగేశ్వర రావు, చెక్కా నాగేశ్వరరావు, గుళ్లపల్లి శరత్, జొన్నాల లోకేష్ పాల్గొన్నారు.

## తొలిరోజే 100 శాతం పెన్షన్ల పంపిణీకి కృషిచేయాలి

**ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ, నవంబర్ 30, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడంలో ముందడుగు వేస్తోం దని ఏపీ ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛను అంది స్తారు. అయితే డిసెంబరు ఒకటో తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదని ఈ నెల 30న పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని స్పష్టం చేశారు. ఈ మేరకు నందిగామ మున్సిపాలిటీలో తంగిరాల సౌమ్య ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేలా అధికారులకు దిశానిర్దేశం చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏవైనా చిన్నచిన్న సమస్యలుంటే వెంటనే సరిదిద్ది పెన్షన్ల పంపిణీని కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 2,31,127 పెన్షన్లకు రూ. 97.93 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సామాజిక భద్రతను పెంచే ఉద్దేశంతో పెన్షన్ల పంపిణీని మరింత సరళీకృతం చేసిందన్నారు. వివిధ కారణాల వల్ల రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో ఆ మొత్తాన్ని ఒకేసారి చెల్లించేందుకు అవకాశం కల్పించిందన్నారు. ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తి మరణిస్తే అతని భార్య మరుసటి నెల నుంచే స్పౌజ్ పెన్షన్ (వితంతు పెన్షన్) పొందేలా వీలుకల్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్‌లను సకాలంలో ప్రజలకు అందించండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** పెన్షన్లను సకాలంలో ప్రజలకు అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా 21వ డివిజన్ కృష్ణలంక ప్రాంతం పర్యటించి పెన్షన్ దారులకు కమిషనర్ పెన్షన్ పంపిణీ చేసారు. ఆ ప్రాంతంలో గల ప్రజలతో స్వయంగా మాట్లాడి ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా? ఎంత పెన్షన్ వస్తుంది? ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని మాట్లాడితెలుసుకున్నారు. ప్రతి నెల సమయానికి పెన్షన్ సిబ్బంది అందిస్తున్నారని ఎటువంటి సమస్యలు లేదని వారు తెలుపగా సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటల వరకు, సర్కిల్ వన్ పరిధిలో 20744 పెన్షన్ లకు గాను 19326, సర్కిల్ 2 పరిధిలో 25906 పెన్షన్ లకు గాను 23877, సర్కిల్ 3 పరిధిలో 20721 పెన్షన్ లకు గాను 19089, మూడు సర్కిల్స్ పరిధిలో మొత్తం 67371 పెన్షన్ లకు 62292 పెన్షన్ల పంపిణీ చేశారని, అంటే దాదాపు 93% పెన్షన్ పంపిణీ చేశారని తెలిపారు. ఈ పర్యటనలో పి.ఓ (యూ సి డి) నారాయణ, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, సి ఓ జగదీశ్వరి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గుండె పోటుతో తోటచర్ల వీఆర్వో మృతి



**పెనుగంచిప్రోలు,నవంబర్ 30, మేజర్ న్యూస్ :** మండలంలో తోటచర్ల గ్రామంలో విధులు నిర్వహించే విఆర్ఓ నరసింహారావు తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తుండగా కార్యాలయంలో ఆకస్మాత్తుగా గుండెపోటు రావటంతో 108 సహాయంతో కార్యాలయ సిబ్బంది నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. అప్పటికే మృతి చెందినట్లు నందిగామ ప్రభుత్వ వైద్యులు నిర్ధారించారు.

## శనివారం కార్తీక అన్నసమారాధన



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** కార్తీకమాసం సందర్భంగా చల్లపల్లి నారాయణరావు నగర్లో (విజయవాడరోడ్)ని శ్రీప్రసన్న భక్తాంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద శనివారం కార్తీక అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. చల్లపల్లి ఎస్ఐ పి.సుబ్రహ్మణ్యం, ఉపసర్పంచ్ ముమ్మనేని నానిలు అతిధులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ పెద్దలు అడపా సాయిబాబు, నర్రా చిన్ని, యద్ల జగదీష్, మిరియాల సుబ్బారావు, సోమిశెట్టి లక్ష్మి, లంకె శ్రీనివాసరావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## సుబ్రహ్మణ్యేశ్వరుణ్ణి దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవిలోని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం దర్శించుకున్నారు. ఆల య అర్చకులు మంత్రికి పూర్ణ కుంభంతో స్వాగతం పలుకగా కొల్లు రవీంద్ర నాగపుటలో పాలు పోసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద రావు స్వామి వారి చిత్రపటాన్ని మంత్రికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ నాయకుడు నడకుదుటి జనార్దన్ రావు, రావి రత్నగిరి, మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావు, కోసూరు శివాజీ, ఆలయ సూపర్నెంట్ బొప్పన సత్యనారాయణ పాల్గొన్నారు.

## రైతులు జాగ్రత్తలు పాటించాలి



**ఏ.కొండూరు, నవంబర్ 30. మేజర్ న్యూస్:** ఫెంగల్ తుఫాన్ హెచ్చరికల కారణంగా రైతులు పలు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి షేక్ టిప్పుసుల్తాన్ పేర్కొన్నారు. శనివారం ఏ.కొండూరు గ్రామంలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి సాగు చేసిన రైతులు అవకాశాన్ని బట్టి వరికోతలను వాయిదా వేసుకోవాలన్నారు. మండలం లోని రైతులు కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం రాశులను పరిశీలించి అప్రమత్తంగా ఉండాలని పట్టాలతో కప్పుకొని ధాన్యము భద్రపరచుకోవాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించుకోవాలన్నారు. కావలసిన వాహనాలు కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. మండలంలోని రైతు సేవా కేంద్రాల వద్ద ధాన్యము కోనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1600 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కోనుగోలు చేసారని అన్ని కోనుగోలు కేంద్రాలవద్ద గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలిపారు.

# శ్రీ యోగానంద లక్ష్మి నరసింహా స్వామి వారి దేవాలయంలో కమిషనర్ ఆకస్మిక తనిఖీ






**జగ్గయ్యపేట, నవంబర్ 30, మేజర్ న్యూస్:** మండలంలో వేదాద్రి గ్రామంలో పావన కృష్ణానది తీరంన పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ యస్. సత్యనారాయణ ఆకస్మిక తనిఖీ చేసారు. వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు, దేవస్థాన అర్చకులచే వేద అశీర్వచనములు, ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి తీర్ధ, ప్రసాదములు అందజేయడం జరిగింది. అనంతరం దేవస్థాన అన్నదాన సత్రంను పరిశీలించి భక్తులను అన్నప్రసాదం వితరణపై సుచి, శుభ్రతలను అడిగి తెలుసుకున్నారు. అలాగే దేవాలయ పరిసర ప్రాంతములు, కొండ మీది శ్రీ జ్వాల నరసింహ స్వామి వారి సన్నిధికి నిర్మించిన ఘాట్ రోడ్డును పరిశీలించారు. దేవస్థాన షాపులు–సైట్స్ లైసెన్సుల ప్రస్తుత పాటదారులు హెచ్చు పాట సొమ్ము మొత్తం చెల్లించని కారణంగా ది.02-12-2024న సోమవారం నిర్వహించదలచిన పాటలను పాటదారులు వాయిదా వేయమని కమీషనర్ ని కోరగా వారు పాటలను వాయిదా వేయుటకు అనుమతించియుండలేదు. అదేవిధంగా దేవాలయ కార్యకలాపాల విషయమై కార్యనిర్వాహణాధికారి కి సూచనలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.యల్. ఇందిరా దత్తు వారి తరుపున కెసిపి నుండి ఏజియం పి.రామ్ ప్రసాద్,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీచౌడేశ్వరీ అమ్మవారి సంబరం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** మాసశివరాత్రి, కార్తీక అమావాస్యను పురస్కరించుకుని చల్లపల్లిలో శ్రీరామలింగ చౌడేశ్వరి అమ్మవారి సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం రాత్రి అమ్మవారిని ప్రత్యేక వాహనంపై ఉంచి పడమ రవీధిలో ఊరేగింపు ఉత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు బళ్ల విశ్వనాధం, బి.వెంకటేశ్వరరావుల నేతృత్వంలో బళ్లా రాజశేఖర్ దంపతులు వాహన పూజ నిర్వహించారు. శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు జరిగాయి. ఈ సందర్భంగా కార్తీక సమారాధన కార్యక్రమం జరిగింది. అమ్మవారి ఊరేగింపు ఉత్సవంలో నారసాల ప్రదర్శన ఆకట్టుకుంది. అమ్మవారి సంబరం కావటంతో దేవాంగుల కుటుంబీకుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఇంటి ఆడపడుచులు, ఇతర ప్రాంతాల్లో నివాసముంటున్న కుటుంబ సభ్యులు గ్రామానికి చేరుకుని చౌడేశ్వరి అమ్మవారి సంబరంలో పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్ జగన్‌ను కలిసిన జడ్పీటీసీ గనియ



**ఏ కొండూరు, నవంబర్ 30, మేజర్ న్యూస్:** తాడేపల్లి వైఎస్ఆర్సిపి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కృష్ణాజిల్లా నేతలతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి శనివారం సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఏ కొండూరు జెడ్పిటిసి భూక్య గనియ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## రైతుల ప్రభుత్వం అని రైతులను అన్యాయం చేస్తుంది



**ఘంటసాల, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అంటూ రైతులకు అన్యాయం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శనివారం ఘంటసాల మండలం, లంకపల్లి గ్రామంలో అకాల వర్షాల కారణంగా తడిచిన ధాన్యాన్ని మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాలు, రైతులు ప్రతి సంవత్సరం ఇలా జరుగుతుందని, తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని,, ఇప్పటి వరకు రైతు భరోసా లేదని, ధాన్యం ధర ఎంఎస్పీ 1725 రూ. కానీ రైతులకు వద్ద నుంచి 1420రూ. లకు మాత్రమే కొంటున్నారని, గత ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరకే ధాన్యం కొనుగోలు చేసిందని, రైతు భరోసా ఇన్పుట్ సబ్సిడీ, వర్షం కారణంగా పంటనష్టం జరిగితే నష్ట పరిహారం అందించడం ద్వారా అనేక విధాలుగా రైతులకు మేలు చేసిందని అన్నారు. త్వరితగతిన కలిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల నాదుకోవాలని మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మాడెం నాగరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి శ్రీనివాసరావు, కార్యకర్తలు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఖమ్మంపాడులో పారిశుద్ధ్య పనులు



**ఏ.కొండూరు, నవంబర్, 30 మేజర్ న్యూస్:** మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో శనివారం సర్పంచ్ కోట పుల్లమ్మ, ఎంపీటీసీ కోట పుల్లారావుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ గ్రామంలో వెలగని వీధి దీపాలను గుర్తించి కొత్తగా వీధిలైట్లు ఏర్పాటు చేశారు. రహదారికి ఇరువైపులా పూడికతీత పనులు చేయించి మురుగునీరు పారే విధంగా చేయించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దోమల నిర్మూలనకు దోమల మందు కూడా పిచికారి చేయిస్తామని సర్పంచ్, ఎంపీటీసీ తెలిపారు.

## అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి




**మొవ్వ (నవంబర్ 30) మేజర్ న్యూస్:** ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాదని వి ఎస్ ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మాధవి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎయిడ్స్ భారీన పడి తమ జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. ఎయిడ్స్ రోగులను చిన్నచూపు చూడరాదని వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించరాదని హితవు పలికారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధిని ప్రిన్సిపాల్ మాధవి అభిప్రాయపడ్డారు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రిన్సిపాల్ మాధవి యువతకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కళాశాలలో వివిధ అంశాల పై వ్యాసరచన పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. తొలుత ఎయిడ్స్ నివారణకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె ఆర్ మంజుల, అధ్యాపకులు బి శివ నాగేశ్వరరావు, డాక్టర్ ఎం సుందర్ రావు, డాక్టర్ ఎల్ వి కృష్ణారావు, కెప్టెన్ ఆర్ వెంకయ్య, డాక్టర్ సిహెచ్ ఆనంద్ కుమార్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఏవి వి మల్లేశ్వరమ్మ, జి సురేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్ ఫణి ప్రసాద్, వై సునీత జగదాంబికా, కిరణమయ్యి పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన వైసీపీ నాయకులు



**పామర్రు నవంబర్ 30 మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఉమ్మడి కృష్ణా జిల్లాల స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో పాల్గొని, మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన పామర్రు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కైలే అనిల్ కుమార్, పమిడిముక్కల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ, జడ్పిటిసి సభ్యురాలు ఏనుగ వెంకటరమణ కుమారి తదితరులు

# వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం




**జగ్గయ్యపేట,నవంబర్ 30, మేజర్ న్యూస్ :** పట్టణంలో పురపాలక సంఘ చైర్మన్ రాఘవేంద్ర అధ్యక్షతన నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడి వేడిగా జరిగింది. పట్టణంలోని పలు వార్డులలో జేసిబి ద్వారా పనులు చేసిన కాంట్రాక్టర్కు అధిక ధర దోచి పెట్టినట్లు అధికారుల పై కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆ సొమ్ములకు 3 జేసీబీ లను కొనవచ్చని కౌన్సిలర్ తుమ్మల ప్రభాకర్ అన్నారు. గత నెలలో చేసిన పనులకు అధికారుల తప్పిదం వల్ల ఈనెల అజెండాలో పొందుపర్సవల్సి వచ్చిందని చైర్ పర్సన్ అన్నారు. అధికారులు ఇలా నిర్లక్ష్యం చేసి, చేసిన పనులకు బిల్లులు చెల్లించడం ఆలస్యం చేస్తే కాంట్రాక్టర్ ఎలా పని చేస్తారు అని కౌన్సిలర్ నకిరీకంటి వెంకట్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఊర చెరువు దగ్గర సుందరీకరణ కోరకు కోటి రూ పైగా పనులు పూర్వ శాసన సభ్యులు చేయించగా ప్రస్తుతం ఆ ప్రదేశంలో శుభ్రం చేయడం లేదని కౌన్సిల్ దృష్టి కి కౌన్సిలర్ మనోహర్ తీసుకోచ్చారు. జేసీబీ పనుల బిల్లులు హోల్డ్ లో పెట్టమని చైర్ పర్సన్ ఆదేశించారు. పారిశుధ్య పనుల నిమిత్తం ఉపయోగించే యంత్రాలు గత కొద్ది నెలలుగా పనిచేయడం లేదని, ఎందుకు మరమ్మత్తులు చేయించలేదని అధికారులను కౌన్సిలర్లు సమావేశంలో నిలదీయడం జరిగింది. ప్రపోజల్ పంపించడం వరకు మాత్రమే నా పని అన్నట్లు సమాధాన మిచ్చిన శానిటరీ ఇన్స్పెక్టర్ పై కౌన్సిలర్లు ప్రశ్నలు సంధించడం జరిగింది.అలకలు బుజ్జగింపులు మధ్య వాడి వేడిగా రసవంతంగా సమావేశం జరిగింది. పాలకపక్షం, జనసేన సభ్యులు, వైసిపి పక్ష సభ్యులు వార్డులలోని పలు సమస్యలను లేనేత్తి కౌన్సిల్ సమావేశం దృష్టి కి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ నా దృష్టికి తీసుకొచ్చిన ఈ సమస్యలు అన్నింటికీ అధికారులతో సమావేశం అయి అతి త్వరలో సమస్యలు నివృత్తి చేసి వచ్చే సమావేశానికి సమస్యలు లేకుండా చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



## సీఐ వైవియల్ నాయుడు

**నందిగామ, నవంబర్ 30, మేజర్ న్యూస్:** నందిగామ పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలకు పోలీసు వారి ముఖ్య సూచన తెలుపుతున్నట్లు సీఐ వైవి ఎల్ నాయుడు పత్రిక ప్రకటనలు తెలిపారు. ఆ గ్రామాలలో టౌన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలకు ప్రయత్నిస్తూ ఉన్నారు. ఈ నేపథ్యంలో మన చుట్టుపక్కలైనటువంటి మధిర, ఇతర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ వరుస దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి మీ విలువైనటువంటి వస్తువులను ఊరు వెళ్ళేటప్పుడు లేదా మీరు ఇంటి వద్ద లేనప్పుడు బ్యాంకు లాఖరులో భద్రపరుచుకోండి. చాలామంది ఇంటి బీరువాతాళాలు పక్కనే ఉన్న అలమారోలో గాని బీరువా పైన పెడుతూ ఉంటారు దయచేసి అటువంటి పనులు చేయ వద్దు.అలానే మీరు ఇంటి యొక్క ప్రధాన ద్వారం వద్ద వేసినటువంటి గొళ్ళెం గాని దానికి వేసిన తాళం కప్పగాని ఎప్పటిదో పాతదై ఉండటంవల్ల దొంగలకు చాలా తేలికగా పగులగొట్టి వెళ్లే విధంగా ఉంటున్నాయి దయచేసి మారుతున్న టెక్నాలజీ ప్రకారం అప్ గ్రేడ్ అవ్వాలని అన్నారు.కేవలం అతి తక్కువ ధరలకే ప్రస్తుతం సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నాయి వీటిని తక్షణమే మీ ఇంటి బయట లోపల అమర్చుకోవాలని విన్నవించుకుంటున్నాం.అలానే కొద్ది రోజులు పాటు గ్రామం విడిచి వెళ్లేవారు పోలీస్ స్టేషన్ లో ఉచితంగా అందుబాటులో ఉన్న ఎల్ హెచ్ ఎం ఎస్ అను అప్లికేషన్ ద్వారా మీ ఇంటి పై నిరంతర నిఘా ఏర్పాటు చేసుకోవాలి.చాలామంది తమ విలువైన వస్తువులు డబ్బులు పోయిన తర్వాత బాధపడుతూ ఉంటారు కానీ కేవలం అతికొద్ది జాగ్రత్తలు తీసుకోవడం సీసీ కెమెరాలు పెట్టుకోవడం వల్ల అపార నష్టాన్ని నివారించుకోవాలి అన్న ఆలోచన ఎందుకు రావట్లేదు దయచేసి ఆలోచించండి తక్షణమే మీ తలుపులు బీరువాలు వంటి వాటి దృఢత్వానికి సంబంధించి వెరిఫై చేసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ

### ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్



**రెడ్డిగూడెం: నవంబర్ 30, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. రెడ్డిగూడెం మండలం కొత్త నాగులూరు గ్రామపంచాయతీ శివారు సాయన్నపాలెం గ్రామంలో రూ.48 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 1050 మీటర్ల పొడవునా వివిధ ప్రాంతాల్లో నిర్మించిన సిమెంట్ రహదారులను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి 22.5 కోట్ల రూపాయల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. నిధుల సౌలభ్యత, సమస్యల తీవ్రతను బట్టి అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. సాయన్నపాలెంలో 80 శాతం సిమెంట్ రోడ్లను నిర్మించినట్లు పేర్కొన్నారు. మిగిలిన రోడ్లను కూడా పూర్తి చేస్తామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రెడ్డిగూడెం మండలాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. కందులపాడు నుంచి కొత్తనాగులూరు వరకు విస్తరణతో కూడిన బిటి రహదారి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ఈ పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు గ్రామస్తులు పూలను వెదజల్లుతూ ఘనస్వాగతం పలికారు. స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు(గాంధీ), టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె విజయబాబు మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, ఎంపీడీవో టి కె వి రమణ, తెలుగుదేశం నాయకులు రామినేని వీరస్వామి నాయుడు, అడప రాంబాబు, అప్పిరెడ్డి అశోక్ రెడ్డి,ఎన్డీఏ మహాకూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## కార్తీక మాసంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక స్థానం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కార్తీకమాసంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేకత ఉందని ఎంఈఓ ఎన్ శివశంకరరావు అన్నారు. పులిగడ్డ గురుకుల పాఠశాల ప్రధాన ఆచార్యులు ఎస్ పి పి కుమార్ ఆధ్వర్యంలో శనివారము నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ ఎన్ శివశంకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు కార్తీక మాసానికి ఒక ప్రత్యేకత ఉన్నదని ఈ కార్తీకమాసంలో ఉసిరి చెట్టు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు ముందుగా ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యము సమర్పించి వన సమాధానాలో పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు కార్తీక వనం మహోత్సవమును పురస్కరించుకొని విద్యార్థులు ఆడుతూ పాడుతూ ఆనంద డోరికలలో మునిగి తేరారు,

## సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో కొలువై ఉన్న ఉషా పద్మిని సమేత సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం చివరి రోజున శనివారం ప్రత్యేక పూజలు విశేష అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు దీవి నరసింహమూర్తి బ్రహ్మత్వంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ ఆవరణలో గల శివాలయంలో శివ లింగాలకు లింగార్చన ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. కార్తీకమాసం ముగింపు రోజు కావడంతో సుదీర్ఘ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ధర్మకర్త తుంగల వీర వసంతరావు దంపతులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు..



## హై స్కూల్ స్థల సేకరణకు 40 వేల విరాళం అందజేత.

**కోడూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల స్థల సేకరణకు ఈరాలి గ్రామస్తులు, ఆ గ్రామ పెద్దలు 40 వేల రూపాయల విరాళాన్ని ఉపాధ్యాయులకు అందజేశారు. రామకృష్ణాపురం పాఠశాల యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో హైస్కూల్ స్థల సేకరణ కోసం మనబడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలోదేవన బోయన వెంకటేశ్వరరావు, అద్దంకి పాండురంగారావు పెరవలి రాంబాబు, మన్నె ప్రేమ్చంద్ తో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ నేత సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**రెడ్డిగూడెం నవంబర్ 30, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం మండలం కొత్త నాగులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, సీనియర్ తెదేపా నేత కె.వి.వి సత్యనారాయణ (విజయబాబు) 63వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సమక్షంలో కొత్తనాగులూరు గ్రామంలో, సాయన్నపాలెంలో కేకులను కట్ చేశారు. విజయబాబుకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేశారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, విజయబాబు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అసభ్య ప్రవర్తన పై విద్యార్థులకు అవగాహన.



**కోడూరు: మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కే చాణిక్య విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కోట రాఘవయ్య విద్యా సంస్థల్లో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆడపిల్లల పట్ల అసభ్య ప్రవర్తన చేసేవారిని ఎలా గమనించాలో అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. విద్యార్థులు చిన్నతనంలోనే మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా సక్రమమైన బాటలో నడవాలని సూచించారు. మహిళల రక్షణ రోడ్డు ప్రమాదాల నివారణ విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంచి చదువును అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సై చాణిక్యను కోట రాఘవయ్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. విద్యా సంస్థల కరస్పాండెంట్ కోట వెంకటేశ్వరరావు,వల్లభనేని వర ప్రసాద్, డి.కరుణ, కాగితాల జగన్, అనిల్ కుమార్ సీనియర్ అధ్యాపకులు పూతబోయన వెంకటకృష్ణ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా న్యాయవాదుల వన సమారాధన



**జగ్గయ్యపేట,నవంబర్ 30, మేజర్ న్యూస్ :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట సాయి నగర్ సమీపంలోని హనుమంతు రత్నకుమారి మామిడి తోటలో శనివారం శ్రావణమాసం సందర్భంగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాగ సుందర్ రావు ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి కే శ్రావణి, ఎడియం శోభారాణి ఆధ్వర్యంలో మొదటగా ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం న్యాయవాదులు వనభోజనాలు నిర్వహించారు. అనంతరం న్యాయవాదులు ఆట పాటలతో ఉత్సాహభరితంగా గడిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పసుపులేటి శ్రీనివాసరావు, జె శ్రీనివాసరావు ఎలమంచి రాజేంద్రప్రసాద్, మధు, ధనుంజయుడు ఆరేపల్లి వెంకటేశ్వరరావు, నరసింహారావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# దేవతా వృక్షాలను పెంచితే పిక్నిక్ స్పాట్‌గా మారుతుంది



**ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గత నెలరోజులుగా కార్తీక మాసంలో పరమేశ్వరునికి అభిషేకాలు, పూజలలో నిమగ్నమైన భక్తులు రేపటితో కార్తీక మాసం ముగింపు దశకు రావడంతో ఆనందోత్సాహాల మధ్య భక్తులు " శని వారం వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ పోలీస్ ఎస్.పి. గూడూరి వెంకట సత్య నారాయణ మూర్తి, ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్.ఆర్. ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్.ఆర్. ఆంజ నేయులు మాట్లాడుతూ దేవతా వృక్షాల మధ్య వన సమారాధన జరగటం ఎంతో ఆనందంగా వుందని, కుల మతాలకు అతీతంగా శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో భక్త బృందం ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం నిర్వహించిన మహిళా బృందానికి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం అవుదంబరీ వృక్షం (అత్తి చెట్టు), రావి, జువ్వి, మేడి చెట్టు, ఉసిరీగ చెట్లు వున్నాయని ఇవి దేవతా వృక్షాలని, ఇంకనూ ఈ దేవాలయంలో మరిన్ని మొక్కలు నాటితే పిక్నిక్ స్పాట్‌గా వుంటుందని భక్తులు సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు.

రిటైర్డ్ పోలీస్ ఎస్.పి. గూడూరి వెంకట సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ తాను నెలరోజులుగా అభిషేకాలలో పాల్గొంటున్నానని ఈ రోజు విరామం దొరకటం వల్ల ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దొరికినందుకు ఆనందంగా ఉందన్నారు. వన భోజనాలు నిర్వహించిన మహిళా బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. సరిత టీచర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఇక్కడ వన భోజనాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అయినప్పటికీ పలువురు వన భోజనాలలో పాల్గొన్నందుకు అందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్, రాజేశ్వర్, భక్త బృందంలో ముఖ్యులు నంద కిషోర్, కొప్పిశెట్టి సూర్యనారాయణ, సత్యనారాయణ, మహేష్, మల్లేష్, మహిళలు ఏనుగుల శ్రీదేవి, సౌజన్య, సరిత, సునీత, సత్య రాణీ, నర్మద, అరుణ,పద్మ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు వేడుకల కామన్ డి.పి ఆవిష్కరణ



**నియోజకవర్గ నాయకుడు అభివృద్ధి ఆకాంక్షితుడు.. పేరుతో ఇమేజ్ డిజిటల్స్ రూపొందించిన కామన్ డి.పి...**

**కూటమి నేతలతో కలిసి...లోగోను ఆవిష్కరించిన టీడీపీ నేత తులసి బాబు**

**నందివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు డిసెంబర్ ఒకటో తేదీ సందర్భంగా ఇమేజ్ డిజిటల్స్ నిర్వహకుడు కందుల రవి ఆధ్వర్యంలో రూపొందించిన సామాజిక మాధ్యమాల కామన్ డి.పి.ను గుడివాడ టీడీపీ కార్యాలయం ప్రజా వేదికలో టీడీపీ నాయకులు కామేపల్లి తులసిబాబు కూటమి నేతలతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇమేజ్ నిర్వాహకులు కందుల రవి మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఎంతో అభిమానించే ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజును పురస్కరించుకొని.. అభిమానులు తమ సామాజిక మాధ్యమాల్లో స్టేటస్ గా పెట్టుకునేందుకు.. అనేక ప్రత్యేకతలతో కామన్ డీ.పీ రిపొందించినట్లు ఆయన తెలిపారు. గుడివాడ అభివృద్ధికి ఎమ్మెల్యే రాము చేసిన కృషిని ప్రతిబింబించేలా రైతులకు,పేద ప్రజలకు ఆయన చేసిన సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ కామన్ డిపి రూపొందించామన్నారు. ఆరు నెలల కూటమి ప్రభుత్వంలో ప్రజలు ట్రైలర్ మాత్రమే చూశారని గుడివాడ అభివృద్ధి.. ప్రజల మంచి కోసం రానున్న రోజుల్లో ఎమ్మెల్యే రాము మరిన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తారని ఈ సందర్భంగా కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, కంచర్ల సుధాకర్, కడియాల గణేష్, పంచకర్ల మహేష్,రెడ్డి షణ్ముఖ, అట్లూరి వెంకటేశ్వరరావు, అల్లాడ శ్రీనివాస్, సమ్మెట బ్రహ్మాజీ, జనసేన పార్టీ నాయకులు పులపా మహేష్ పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఇప్పటికి 40,107 టీడీపీ సభ్యత్వాల నమోదు




**చురుగ్గా కొనసాగుతున్న సభ్యత్వ నమోదు ప్రక్రియ**

**గుంటుపల్లిలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు**

**జి కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గంలో ఇప్పటి వరకు 40,107 తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను నమోదు చేసినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని శాసనసభ్యులు కృష్ణప్రసాదు శనివారం ఉదయం పర్యవేక్షించారు. మొబైల్ ఫోన్ లో ఆన్ లైన్ ద్వారా సభ్యత్వాలను నమోదు చేసి గౌరవ ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సంతకంతో కూడిన డిజిటల్ ధ్రువీకరణ పత్రాలను టీడీపీ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ పరిధిలో టీడీపీ సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొంటున్న టీడీపీ కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు అందరూ సభ్యత్వ నమోదుకు కృషి చేస్తున్నారని, వారి సేవలను కొనియాడారు. టీడీపీ సభ్యత్వం నమోదులో రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం, రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి రెండేళ్ల కాలవ్యవధితో సభ్యత్వం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ సభ్యత్వం తీసుకుంటే గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారన్నారు. దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తున్నా రన్నారు. టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సభ్యత్వ నమోదుపైప్రత్యేకదృష్టిసారించారన్నారు. రెడ్డిగూడెం మండలంలో 6,673, మైలవరం మండలంలో 7,569, జి.కొండూరు మండలంలో 7,879, కొండపల్లి టౌన్ లో 4,433 ఇబ్రహీంపట్నం మండలంలో 5,578, విజయవాడ రూరల్ మండలంలో 7,975 మంది టీడీపీ సభ్యత్వాలను తీసుకున్నట్లు వెల్లడించారు. మరింత ఉత్సాహంతో పని చేస్తూ ఇంకా భారీగా సభ్యత్వాలను నమోదు చేయాలని టీడీపీ శ్రేణులకు శాసనసభ్యులు కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీని నిలబెట్టుకొన్నాం..

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో వేముల దుర్గారావు**



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు మాసాలు అయిందని, ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంచిందని 18వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు వేముల దుర్గారావు అన్నారు. శనివారం ఉదయం 6 గంటలకు మన 18వ డివిజన్‌లో సచివాలయం సెక్రటరీలు మన బూత్ కన్వీనర్స్, నాయకులు ద్వారా ప్రతి ఇంటికెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు ఇచ్చారు. అనంతరం 18వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు వేముల దుర్గారావు మాట్లాడుతూ ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ప్రతి నెల వృద్ధులకు వితంతువులకు 4000, వికలాంగులకు 6000, రూపాయల పెన్షన్ ను కూటమి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ రెడ్డి, అంబటి కాశి, బలగాని శ్రీను, వేల్పుల విజయ్, రేజర్ల కాశయ్య, కొమెర శ్రీను అంబడిపూడి దుర్గమ్మ, ఆర్ పేరు తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ సర్టిఫికెట్లు సకాలంలో సమర్పించండి..

## సబ్ ట్రెజరీ అధికారి వి.రమేష్ కుమార్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దారులు, ఫ్యామిలీ పెన్షన్ దారులు, ప్రతి సంవత్సరం లాగానే 2025 జనవరి ఫిబ్రవరి నెలల్లో, తమ లైఫ్ సర్టిఫికెట్లను సబ్ ట్రెజరీ కార్యాలయంలో కానీ, ఈ సేవ కేంద్రంలో కానీ, సమీ పంలో గల పోస్ట్ ఆఫీస్‌లో గాని, సమర్పించి ప్రభుత్వానికి సహకరించవలసిందిగా బందరు సబ్ ట్రెజరీ అధికారి వి.రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ రూ.5వేల ఆర్థిక సాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గూడూరు మండలం మల్లవోలు ఎస్సీ కాలనీకి చెందిన కంచర్ల జోషి అనే పేద కుటుంబానికి చెందిన వ్యక్తి మరణించాడు ఆయన దహన సంస్కారాల నిమిత్తం మల్లవోలుకి చెందిన హెల్పింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించింది ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌశల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాధ్ తదిత హెల్పింగ్ ప్రతినిధులు ఎస్సీ కాలనీకి సంబంధించిన పెద్దలు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు, ఎస్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999